మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 363 శుక్రవారం 23 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

## జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి




3లో..

## పాకిస్థాన్ తీరుపై డబ్ల్యుహెచ్‌ఓలో ఘాటు వ్యాఖ్యలు

**- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ బాధితులుగా నటించొద్దని పాక్‌కు హితవు**

మన గళం, న్యూఢిల్లీ : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) వేదికగా భారత దౌత్యవేత్త అనుపమ సింగ్, పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని ఒకవైపు పెంచి పోషిస్తూనే, మరోవైపు తామే బాధితులమంటూ మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని ఆమె పాకిస్థాన్‌కు గట్టిగా హితవు పలికారు. జెనీవాలోని డబ్ల్యూహెచ్‌వో ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో అనుపమ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆమె ప్రసంగానికి సంబంధించిన వీడియో సామాజిక

2లో..




## ప్రిన్సిపాల్ గదిలో బాలికపై సామూహిక అత్యాచారం

**కూల్ డ్రింక్‌లో మత్తుమందు ఇచ్చి 12 ఏళ్ల దళిత బాలికపై దారుణం**

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఉత్తరప్రదేశ్‌లోని మురాదాబాద్‌లో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ కార్యాలయంలోనే 12 ఏళ్ల దళిత బాలికపై ఐదుగురు తోటి విద్యార్థులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలికి శీతల పానీయంలో మత్తుమందు కలిపి ఇచ్చి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఇంతటితో ఆగకుండా ఈ దారుణాన్ని వీడియో తీసి, ఆన్‌లైన్‌లో కూడా ప్రచారం చేశారు. ఈ దారుణ ఘటనపై బాధితురాలి




2లో..

## రైతులు నష్టపోకుండా

# చర్యలు చేపట్టాలి



- పంటల సాగు ప్రణాళికలపై వ్యవసాయశాఖ అధికారులు దృష్టి పెట్టాలి
- ఏ పంటలు సాగుచేయాలో రైతులకు ముందే చెప్పాలి
- పొగాకు, కోకో పంటలను ఆయా కంపెనీలు కొనుగోళ్లు చేయాలి
- ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి
- అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



మన గళం, అమరావతి : వరీసాగు, ఆయా పంటల సాగు ప్రణాళికలపై వ్యవసాయశాఖ అధికారులు దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రైతాంగ సమస్యపై ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. అనంతరం పంటలు, గిట్టుబాటు ధరలపై ఇవాళ(గురువారం) సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. కేబినెట్ సబ్ కమిటీతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లు ఎలా ఉన్నాయో... ఏ పంటలు సాగుచేయాలో రైతులకు ముందే చెప్పాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే సాగయ్యేలా చూసి... రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. హెచ్డీ బర్లే పొగాకు మెట్రిక్ టన్నుకు రూ.12,000, కోకో కేజీకి రూ.500 ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పొగాకు, కోకో పంటలను ఆయా కంపెనీలు కొనుగోళ్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటకు మద్దతు ధర కన్నా తగ్గితే రైతులను నేరుగా ఆదుకోవాలని అధికారులను

2లో..



### సహనం కోల్పోయిన

## డొనాల్డ్ ట్రంప్

**నీకు తెలివి లేదు, గెటవుట్ అంటూ రిపోర్టర్‌పై చిందులు**

మన గళం డెస్క్ : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మీడియా ప్రతినిధిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైట్‌హౌస్‌లో బుధవారం జరిగిన ఓ సమావేశంలో ఖతార్ నుంచి అమెరికా వాయుసేనకు అందిన బోయింగ్ 747 విమానం గురించి ప్రశ్నించిన ఎన్బీసీ రిపోర్టర్‌పై ఆయన

2లో..

### ఛత్తీస్‌గఢ్‌లో మళ్ళీ

## ఎన్‌కౌంటర్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్ : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. తాజాగా బీజాపూర్ జిల్లాలోని పీడియా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణిం

2లో..

### లిక్కర్ స్కామ్‌పై జగన్

## సంచలన వ్యాఖ్యలు..!



మన గళం, అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబుపై మరోసారి భగ్గుమన్నారు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి. వ్యక్తులను మేనేజ్ చేస్తూ.. తనపై తిప్పుకుంటున్నారన్నారు. ఈ క్రమంలోనే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి.. చంద్రబాబుకు లొంగిపోయారన్నారు. కూటమికి మేలు చేసేందుకే విజయ సాయి రెడ్డి ఎంపీ పదవికి రాజీనా మా చేశారని జగన్ గుర్తు చేశారు. ప్రలోభాలకు లోనై విజయసాయి పదవిని అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అలాగే లిక్కర్ స్కామ్ పేరుతో

2లో..




## స్కూల్ విద్యార్థులకు శుభవార్త

**రూ.15 వేలు జమపై కీలక అప్‌డేట్!**



మన గళం, అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పింది. తల్లికి వందనం పథకం కింద కుటుంబం చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కూటమి సర్కార్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ విద్యా సంవత్సరం కూడా ముగిసింది. ఇంకా తల్లికి వందనం పథకం కింద డబ్బు జమ చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దీనిపై తాజాగా ప్రభుత్వం నుంచి కీలక అప్డేట్ వచ్చింది. స్కూళ్లు తెరిచేలోగా తల్లుల అకౌంట్‌లోకి రూ.15 వేలు జమ

2లో..

## అడవులను నాశనం చేస్తున్నారు



మన గళం, విజయవాడ: తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2025 వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటప్పకొండ పుణ్యక్షేత్రం బయోడైవర్సిటీ పుస్తకాన్ని ఆవిష్కరించారు డిప్యూటీ సీఎం

2లో..

### జగన్‌పై మంత్రి

## పయ్యావుల ఫైర్



మన గళం, అనంతపురం: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతిపై విషం చిమ్ముతున్నారని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ అభివృద్ధిని అడ్డుకోవడానికి ఆయన ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగన్ తన అస్తిత్వం కాపాడుకోవటానికి ఉన్నవి, లేనివి చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఆయన మాటలు వింటుంటే ఏపీకి పరిశ్రమలు రాకూడదన్నట్లుగా ఉందని మండిపడ్డారు. జగన్ మీడియా సమావేశం పెడుతున్నారంటే

2లో..

## పాకిస్థాన్ తీరుపై డబ్ల్యుహెచ్‌ఓలో ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమవుతోంది. పాకిస్థాన్ భూభాగం నుంచే ఉగ్రవాదులు, వారిని నడిపించే సూత్రధారులు కార్యకలాపాలు సాగిస్తున్నారనేది అందరికీ తెలిసిన విషయమేనని అనుపమ సింగ్ అన్నారు. అటువంటి ఉగ్రవాద శక్తులకు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకే భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ద్వారా దాయాది దేశంలోని ఉగ్రవాద స్థావరాలను, వారి మౌలిక సదుపాయాలను నేలమట్టం చేశాం" అని ఆమె తెలిపారు. అయితే, ఈ చర్యల వల్ల పాకిస్థాన్ పౌరులకు ఎలాంటి హాని కలగలేదని, వారిని లక్ష్యంగా చేసుకోలేదని కూడా ఆమె తేల్చిచెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తే పాకిస్థాన్ జీర్ణించుకోలేకపోయిందని అన్నారు. సింధూ నదీజలాల ఒప్పందం విషయంలో కూడా పాకిస్థాన్ తప్పుడు కథనాలను ప్రచారం చేస్తోందని అనుపమ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అసత్య ప్రచారాలను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతోందని ఆమె వివరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే చర్యలు మానుకోకుండా, బాధితులమంటూ అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ నాటకాలాడుతోందని ఆమె దుయ్యబట్టారు.

## సహనం కోల్పోయిన డొనాల్డ్ ట్రంప్



ఆగ్రహంతో ఊగిపోయారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో ట్రంప్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా లో శ్వేతజాతీయులైన రైతులపై జరుగుతున్న హింసకు సంబంధించిన ఓ వీడియోను రమఫోసాకు ట్రంప్ చూపించారు. ఆ తర్వాత ఎన్బీసీ విలేకరి (పీటర్ అలెగ్జాండర్ అని భావిస్తున్నారు) ఖతార్ విమానం గురించి ప్రశ్నించడంతో ట్రంప్ ఒక్కసారిగా మండిపడ్డారు. "దేని గురించి మాట్లాడుతున్నావ్? నువ్వు ఇక్కడ నుంచి బయటకు పో" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఖతార్ విమానానికి దీనికి ఏం సంబంధం? వాళ్లు అమెరికా వాయుసేనకు ఓ విమానాన్ని ఇస్తున్నారు. అది గొప్ప విషయం. మనం అనేక ఇతర విషయాల గురించి మాట్లాడుతున్నాం. ఇప్పుడే చూసిన విషయం నుంచి దారి మళ్లించేందుకు ఎన్బీసీ ప్రయత్నిస్తోంది" అని ట్రంప్ మండిపడ్డారు. అంతటితో ఆగకుండా, ఆ రిపోర్టర్ తెలివితేటలను, ఎన్బీసీ యాజమాన్యాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. "నువ్వో పనికిమాలిన రిపోర్టర్‌వి. రిపోర్టర్‌గా ఉండటానికి నీకు అర్హత లేదు. నీకు అంత తెలివి లేదు" అని అన్నారు. "ఎన్బీసీలో నీ స్టూడియోకి తిరిగి వెళ్లు. ఎందుకంటే బ్రయాన్ రాబర్ట్స్, ఆ సంస్థను నడుపుతున్న వారిపై విచారణ జరపాలి. నీ నుంచి ఇంకేం ప్రశ్నలు వద్దు" అంటూ సమావేశాన్ని ముగించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్ళీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఇంకా కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, నిన్న నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా మృతి చెందాడు. అలాగే, బాపట్ల జిల్లాకు చెందినట్లుగా భావిస్తున్న మరో కీలక నేత సజ్జ నాగేశ్వరరావు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. అయితే, మృతదేహాలను గుర్తించి, పోస్టుమార్టం నిర్వహించిన తర్వాతే ఈ విషయంపై అధికారిక స్పష్టత రానుంది. ఈ ఘటనలో గాయపడిన రమేష్ అనే జవాను ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో, మొత్తం ఇద్దరు జవాన్లు మరణం పొందినట్లయింది.

## జగన్‌పై మంత్రి పయ్యావుల ఫైర్

మొదటి పేజీ తరువాయి

నాలుగు సలహాలు ఇస్తారని తాము అనుకున్నామని చెప్పారు. ఇవాళ(గురువారం) అనంతపురం జిల్లాలో మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడారు. లిక్కర్ పాలసీ అక్రమమని ఆయన అంటున్నారని%ా% ఇవాళ ఉన్నది మీ నాన్న హయాంలో ఉన్నది ఒక్కటే పాలసీ అని.. అప్పుడు స్కాం కనిపించలేదా అని ప్రశ్నించారు మంత్రి పయ్యావుల కేశవ్. జగన్ పాలనలో గ్రామస్థాయి నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు కప్పం కట్టారని ఆరోపించారు. ల్యాండ్, మైన్స్, సాండ్, వైన్స్ అన్ని స్కాములు జరిగింది జగన్ హయాంలోనేనని విమర్శలు చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం ఖర్చు మూడింతలు అయిందని అన్నారు. జగన్‌కి ఎక్కడో భయం కలిగి ఈ మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. 3.5 లక్షల ఎకరాలకు ఏ ఆధారం లేకుండా ఫ్రీ హోల్డ్ చేశారని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. విశాఖపట్నాన్ని నాశనం చేశారు, పరిశ్రమలను తరిమేశారని ఫైర్ అయ్యారు మంత్రి పయ్యావుల కేశవ్. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని అన్నారు. అనంతపురంలో రూ. 22 వేల కోట్లతో రెవెన్యూ వచ్చిందని ప్రకటించారు. ఐదేళ్ల పాలనలో రూ.10లక్షల కోట్లకు పైగా అప్పు చేశారని ఆరోపించారు.

## ప్రిన్సిపాల్ గదిలో బాలికపై సామూహిక అత్యాచారం

మొదటి పేజీ తరువాయి

తల్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఐదుగురు నిందితులను మంగళవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, మే 8వ తేదీన ఈ దారుణం చోటుచేసుకుంది. నిందితులైన ఐదుగురు బాలురు కూడా దళితులే కావడం, 12 నుంచి 15 ఏళ్ల మధ్య వయసు వారే కావడం గమనార్హం. వీరంతా బాధితురాలికి పొరుగింటి వారని, సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒకే పాఠశాలలో చదువుతున్నారని అధికారులు తెలిపారు. బాధితురాలు మాత్రం వేరే పాఠశాలలో చదువుతోంది. ఘటన జరిగిన వెంటనే ఆ బాలిక భయంతో ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేదు. కొద్దిరోజులుగా తన కుమార్తె తీవ్రమైన దిగులుతో ఉండటం గమనించిన తల్లి, ఏం జరిగిందని పలుమార్లు ఆరా తీసింది. అయినా బాలిక నోరు మెదపలేదు. అయితే, సోమవారం రాత్రి ఓ పొరుగింటి వ్యక్తి ఆ దారుణమైన వీడియోను చూపించడంతో అసలు విషయం తల్లికి తెలిసింది. వీడియో చూపి నిలదీయడంతో, బాలిక జరిగిన ఘోరాన్ని ఏడుస్తూ వివరించింది. మే 8వ తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటి బయట ఆడుకుంటున్న తనను, ఆ ఐదుగురు బాలురు ఏదో కొనిస్తామని చెప్పి దగ్గర్లోని జూనియర్ హైస్కూల్‌కు తీసుకెళ్లారని తెలిపింది. నిందితుల్లో ఒక బాలుడి తండ్రి ఆ పాఠశాలలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. తండ్రి ఇంట్లో ఉంచిన పాఠశాల తాళాలను ఆ బాలుడు తీసుకువచ్చాడు. పాఠశాలలోకి ప్రవేశించాక, ప్రధాన ద్వారానికి తాళం వేసి, బాలికను ప్రిన్సిపాల్ కార్యాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ శీతల పానీయంలో మత్తుమందు కలిపి బలవంతంగా తాగించారు. బాలిక స్పృహ కోల్పోయాక, ఆమెపై అత్యాచారానికి పాల్పడి, ఆ దారుణాన్ని మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ విషయం ఎవరికైనా చెబితే వీడియోను ఆన్‌లైన్‌లో పెడతామని, తల్లిదండ్రులను చంపేస్తామని బెదిరించారు. అయితే, ఆ వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. తన ఫోన్‌లో ఈ క్లిప్ చూసిన పొరుగింటి వ్యక్తి ద్వారానే బాలిక తల్లికి ఈ విషయం తెలిసింది. ఈ ఘటనపై ఎస్‌ఎస్పీ సత్పాల్ అంటిల్ మాట్లాడుతూ, "కేసు నమోదు చేసి ఐదుగురు నిందితులను అరెస్టు చేశాం. వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించగా, 12 నుంచి 15 ఏళ్ల మధ్య వయసున్న మైనర్లుగా నిర్ధారణ అయింది. వీరంతా నగరంలోని ఓ పాఠశాలలో 7 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు. వారిని బుధవారం జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరుస్తాం. బాధితురాలు ఈ దారుణమైన ఘటన నుంచి కోలుకోవడానికి కౌన్సెలింగ్ అందిస్తున్నాం. ఈ కేసులో త్వరలోనే ఛార్జిషీట్ దాఖలు చేస్తాం" అని తెలిపారు.

## లిక్కర్ స్కామ్‌పై జగన్ సంచలన వ్యాఖ్యలు..!

మొదటి పేజీ తరువాయి

వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అక్రమ అరెస్టులతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగారని జగన్ మండిపడ్డారు. గురువారం(మే 22) తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్.. మద్యం షాపులను ప్రభుత్వం నిర్వహిస్తే లంచాలు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. ఏపీలో రకరకాల బ్రాండ్‌ల మద్యం అమ్ముతున్నారని, ఆ పేర్లు గతంలో ఎప్పుడూ వినలేదంటూ కొన్ని పేపర్లు చూపించారని జగన్ విమర్శించారు. బేతాళ కథలతో లిక్కర్ కేసులో అరెస్టులు చేస్తున్నారని ఆరోపించిన జగన్, అరెస్టైన నిందితులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి లిక్కర్ కేసుతో ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. మిథున్‌రెడ్డి, రాజ్ కేసిరెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వాసుదేవరెడ్డికి లిక్కర్ పాలసీకి సంబంధం ఏంటని జగన్ నిలదీశారు. రాజ్ కేసిరెడ్డికి కేశినేని చిన్నితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, లిక్కర్ ఫైల్ ఒక్కటైనా సీఎంవోకు వచ్చినట్టు చంద్రబాబు నిరూపించగలరా? అని వైఎస్ జగన్ నిలదీశారు. 2014 నుంచి 2019 మధ్య భారీగా మద్యం కుంభకోణం జరిగిందని జగన్ ఆరోపించారు. 2014 నుంచి 19 మధ్య జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో చంద్రబాబు బెయిల్ మీద ఉన్నది నిజం కాదా? అని జగన్ అన్నారు. 2019-2024 మధ్య లిక్కర్ సేల్ తగ్గిందన్న జగన్.. ఒక్క కంపెనీకి లైసెన్స్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. లాభాపేక్ష లేకుండా వైసీపీ సర్కార్ అమ్మకాలు జరిపిందని జగన్ గుర్తు చేశారు. స్కామ్ జరగకపోయినా.. జరిగినట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. లిక్కర్ కేసులంటూ తప్పుడు ఆరోపణలతో.. వైసీపీ నేతలతో పాటు అధికారులను వేధిస్తున్నారు అని వైఎస్ జగన్ అన్నారు.

## స్కూల్ విద్యార్థులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి

చేయనున్నట్లు కూటమి సర్కార్ తెలిపింది. సంక్షేమ పథకాల వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అందులో ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామనే వివరాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. తల్లికి వందనం పథకం కింద స్కూళ్లు తెరిచేలోగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.15 వేలు జమ చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకే విడతలో ఈ నిధులు జమ చేస్తామని తెలిపారు. కాగా తల్లికి వందనం పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారి కార్యక్రమాల్లో ఒకటి. ఇది సూపర్ సిక్స్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్నారు. ఈ పథకం తల్లుల్ని ఆర్థికంగా ప్రోత్సహించి, వారి పిల్లలకు విద్యను అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాహనదారులకు ఊరట కలిగించేలా మరో ప్రకటన చేసింది. గత ప్రభుత్వం విధించిన గ్రీన్ టాక్స్‌ను తగ్గిస్తున్నట్లు



నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో సరకు రవాణా చేసే వాహనదారులకు ఆర్థికంగా భారం భారీగా తగ్గనుంది.

## రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. హెచ్డీ బర్లే – వైట్ బర్లే పొగాకును టొబాకో బోర్డులో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని చెప్పారు. రైతులు నష్టపోకుండా ఈ ఏడాది హెచ్డీ బర్లే పొగాకు రకానికి క్రాప్ హాలీడే ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి, మిడ్ డే మీల్స్, టీటీడీ ప్రసాదంగా మ్యాంగో జ్యూస్ ఇస్తున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## అడవులను నాశనం చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

పవన్ కళ్యాణ్, పుస్తక రచయిత డా. నాయక్. అనంతరం డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. అందరికీ ప్రకృతి నుంచీ తీసుకోవడమే కానీ ప్రకృతికి ఇవ్వడం అలవాటు లేకుండా పోయిందన్నారు. కానీ ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటామని అన్నారు. తన 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి, అక్కడ సహజంగా పెరిగే మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. మన ఇంట్లో మనం ఏం చేయగలం అనేది ఆలోచించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం పెడితే ఎంత బలంగా పని చేస్తుందో చూడాలన్నారు. ఒక చిన్న మొక్కను నాటడం గొప్ప పని అయితే వనజీవి రామయ్య తన జీవితంతో ఏకంగా లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు.

సహజంగా ఏర్పడిన మడ అడవులు సముద్రం దగ్గర ఉంటూ మనలని రక్షిస్తాయన్నారు.అయితే, ఇటీవల మడ అడవులను కూడా నాశనం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తాను చిన్నప్పుడు స్కూలులో చూసిన చెట్టును కొట్టేసిన ఘటన తనకు మొక్కలు పెంచే ఆలోచన తెచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. చదువుకున్న మన విజ్ఞానం అహంకారాన్ని ఇచ్చిందని, ప్రకృతి పట్ల నిర్లక్ష్యం పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవ వైవిధ్యం పెంచడం మనందరి బాధ్యత అని.. ఒక పార్టీనో, ఒక వ్యక్తినో మనం నిందించలేమని పేర్కొన్నారు. మన అవసరాలకు ముందుగానే పది చెట్లు నాటి ఉంచాలన్నారు. మన పూర్వీకులు చెట్లను, నదులను పూజించేవాళ్ళని గుర్తుచేశారు. సనాతనధర్మం ఒక మతోన్మాదం కాదని అన్నారు. జంతుజాలం మన అన్నదమ్ములని, మనం మన రూట్స్ తెలుసుకోవాలని ప్రవర్తించాలని అన్నారు. చిన్న మార్పు చాలా పెద్ద మార్పులకు దారి తీస్తుందని, ప్రకృతిపై మనిషి చేసే యుద్ధం ఎలా ఉందో తెలుసన్నారు.

**– అడవులను నాశనం చేస్తున్నారు**

తూర్పు కనుమలలో శేషాచలం, నల్లమల, పాపికొండలు మనకు ఇంకా ఉన్నాయని, అయితే, నియంత్రణ లేకుండా అడవులను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్క్ ని ఏర్పాటు చేస్తామన్నారు. పర్యావరణ విద్యా కేంద్రాలుగా బయోడైవర్సిటీ పార్క్ ఉంటుందని తెలిపారు. ప్రతీ గ్రామంలోనూ ఒక పల్లెవనం ఉండాలని, వందల ఎకరాలు ఇచ్చేస్తున్నాం కానీ బయోడైవర్సిటీకి కేటాయించడం లేదని వ్యాఖ్యానించారు. మంగళగిరి చూస్తే చాలా బాగుంటుందని, నర్సరీలు పెంచేటప్పుడు అటవీశాఖ మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. కడియం నర్సరీలు కోనాకార్పస్ అమ్మకాలు ఆపడం గురించి ఆలోచించాలన్నారు. పక్షులు కూడా ఉండలేని మొక్కలను ఎలా అమ్ముతారని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.

శుక్రవారం
23 - 05 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి

**– యోగాపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




మనగళం,కర్నూలు :మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగా కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని 3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. అదే విధంగా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా కొండారెడ్డి బురుజు దగ్గర, ఓర్వకల్లు రాక్ గార్డెన్, నగర్ వనం, మంత్రాలయం లలో మే 30, జూన్ 5, జూన్ 12, జూన్ 18వ తేదీలలో ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ ను, డిఎఫ్ఓ ను, ఓర్వకల్లు ఎంపిడిఓ లను ఆదేశించారు. దాదాపు 1000 మందితో ఈ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని, అందు కోసం సంబంధిత మండలాల ఎంపిడిఓ లతో కో ఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో మే 26 నుండి మే 30 వ తేది వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యోగా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు.. జూన్ 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.. జూన్ 9వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు డీఈఓ, డిఎస్డివో లు నిర్వహిస్తారన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ఉత్తమ జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తాయన్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. యోగాకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు. స్వయం సహాయక సంఘాలు , విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21 వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని 500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేది నుండి 18 వ తేది 3 ఫేజ్ లలో జరుగుతాయన్నారు. శిక్షణ కార్యక్రమాలను డిఈవో, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు. మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహిస్తారన్నారు... గ్రామ స్థాయిలో విలేజ్ టీం లు నిర్వహిస్తారన్నారు. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు అనువైన వేదికను గుర్తించాలన్నారు. కర్నూలు నగరం లో ప్రతి రోజూ యోగా నిర్వహించేందుకు ఒక రోడ్డు ను గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు





మనగళం శ్రీశైలం: దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (21.05.2025) శ్రీసాయినృత్య కళాశాల, నంద్యాల వారిచే భరతనాట్యం ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భరతనాట్యం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, శివాష్టకం, శివ తాండవం, శంబో శివ శంభో, మహాదేవశంభో, జతిస్వరం, నమశ్శివాయతే తదితర గీతాలకు వైష్ణవి, సంయుక్త, సంజన, దీక్షిత, చిత్ర, యోజిత, ప్రణవి తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా %ూవ% నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు

# పారిశుద్ధ్య కార్యక్రమం





మనగళం శ్రీశైలం : స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా ఈరోజు (22.05.2025) క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఈ రోజు జరిగిన స్వచ్ఛాంధ్ర సేవాకార్యక్రమములో క్షేత్రంలోని పలు ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది. క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల ఈ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. ఈ రోజు జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# 90% సబ్సిడీతో రైతులకు వెంటనే విత్తనాలు ఇవ్వాలి

**– ఏపీ రైతు సంఘం డిమాండ్**

మనగళం, కర్నూలు : గత వారం రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి కానీ ఇంతవరకు రైతులకు వేరుశనగ విత్తనాలు ప్రభుత్వం ఇంతవరకు సరఫరా చేయలేదని తక్షణమే విత్తనాలు సరఫరా చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ మొదలైన ఇంతవరకు వేరుశెనక్కాయలు విత్తనాలు సేకరణ చేయలేదన్నారు. గ్రేడింగ్ చేయలేదు టెండర్లు కూడా పిలవలేదు. జిల్లాలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ వారికి 45 మంది కంపెనీ దారులు ప్రత్యేక వేరుశనగ కాయలు సరఫరా చేస్తారు. వాటిని గ్రేడింగ్ చేసి రైతులకు అందజేయాలి గత సంవత్సరం ఈపాటికి అంటే మే 15 నాటికే వేరుశన విత్తనాలు సరఫరా చేశారు ఇప్పుడు జూన్ 1వ తేదీ రాబోతున్న ఖరీఫ్ చేసిన ప్రారంభమైన ఇంతవరకు విత్తనాలు సేకరణ జరగలేదు గ్రేడింగ్ జరగలేదని, దీనివల్ల రైతులు ప్రభుత్వం పైన ఆశలు వదులుకొని బయట అధిక రేట్లకు వేరుశనగ విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితి ఉందన్నారు. దీని వల్ల రైతు తీవ్రంగా నష్టపోతారన్నారు. బయట మార్కెట్లో బిఎస్ఎన్ఎల్ డిమాండ్ ను బట్టి వ్యాపారస్తులు విపరీతంగా ధరలు పెంచే పరిస్థితి ఉన్నది. ప్రభుత్వము రైతుల కోసం సేవ చేస్తామని తమది రైతు ప్రభుత్వం అని పదేపదే చెప్పి కనీసం విత్తనాలు కూడా ఇవ్వలేదు కావున రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు 90% సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలని, అంతేకాక కౌలు రైతుల గుర్తింపు కార్డులు కూడా ఇంతవరకు ఇవ్వలేదు. ఎవరు రైతులకు పంట రుణాలు ఇస్తారనే హామీ కూడా ఏమాత్రం లేదు అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు రావలసిన 20 వేల రూపాయలు రైతుల అకౌంట్లో తక్షణమే జమ చేయాలి గత సంవత్సరం సరిగా పంటలు లేవు అందువలన రైతుల దగ్గర వేరుశన విత్తనాలు లేవన్నారు. అంతేగాక గతంలో మాదిరిగా రైతులు తమ పంట పొలాల్లోని విత్తనాలనే తిరిగి పంటకు ఉపయోగించే రోజులు లేవు బయట మార్కెట్లో కొనుగోలు చేయాలి ఈ సంవత్సరం వేరుశనగ, కంది, పత్తి, తదితర పంటలను విస్తారంగా వేసే అవకాశం ఉన్నది దీని దృష్టిలో పెట్టుకుని తక్షణమే విత్తనాల సరఫరా కార్యక్రమం చేపట్టాలన్నారు. అంతేకాక పత్తి విత్తనాలు నాణ్యతలేని కాలం చెల్లిన విత్తనాలు నూజివీడు వాలు మార్కెట్లోకి విస్తారంగా వస్తున్నవి కమిషన్ ఏజెంట్లు బ్రోకర్లు ఇలాంటి విత్తనాలు నమ్మి డబ్బులు దండుకుంటున్నారన్నారు. దీనివలన రైతు తీవ్రంగా నష్టపోతున్నారు ఇంత జరుగుతున్న విజయం సాధికారలు గానీ వ్యవసాయ అధికారులు కానీ లేదా పోలీసులు, రెవెన్యూ అధికారులు కానీ ఈ నాణ్యత లేని విత్తనాలను పట్టుకోవడంలో చర్యలు చూపడం లేదు కానీ ఇప్పటికైనా నాణ్యతలేని విత్తనాలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి తెలంగాణ రాష్ట్రం నుండి మరియు బళ్ళారి సిరుగుప్ప ప్రాంతాల నుండి నాణ్యతలేని కాలం చెల్లిన విత్తనాలు వస్తున్నాయి అధికారులు పూర్తి విఫలమయ్యారన్నారు. కావున తక్షణమే నకిలీ విత్తనాలు అరికట్టాలని వేరుశనగ విత్తన కాయలను రైతులకు తక్షణమే సరఫరా చేయాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కురువ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినంద

మనగళం, కర్నూలు :ఉమ్మడి కర్నూలు జిల్లాలో విద్యార్థులు చదువుల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ నాగరాజు హాజరయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 132 మంది విద్యార్థులకు ఎంపీ జ్ఞాపికలను, నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న తనం నుంచే క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. కర్నూలు లో పేద విద్యార్థుల కోసం ఉచితంగా వసతి గృహం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటుకురువ సంఘం గౌరవ అధ్యక్షుడు క్రిష్టన్న, అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎంకే.రంగస్వామి, గడ్డం రామకృష్ణ, సత్యనారాయణమ్మ, డాక్టర్. ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



– పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

# వికటించిన ఆర్ఎంపీ వైద్యుని వైద్యం.

**-మహిళ మృతి.**

**-పంటినొప్పికి వైద్యం చేస్తే ప్రాణమే పోయింది.**

మన గళం సంజామల:: ఆర్ఎంపీ వైద్యుడి వైద్యం ఒక నిండు ప్రాణాన్ని బలి కొంది. పంటినొప్పి అని వెళితే నరానికి ఇంజక్షన్ చేయడంతో మహిళ ప్రాణాలు కోల్పోయిన సంఘటన నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం సంజామలలో చోటు చేసుకుంది.బాధితులు తెలిపిన సమాచారం మేరకు సంజామల మండలం చిన్న కొత్తపేట గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ(53) బుధవారం సాయంత్రం 7.30 గంటల సమయంలో పంటినొప్పితో బాధపడుతూ సమీపంలోని సంజామల మండలకేంద్రంలోని ఆర్ఎంపీ వైద్యుడు దస్తగిరి వద్దకు వైద్యం కోసం వెళ్ళింది. అక్కడ ఆర్ఎంపీ వైద్యుడు ఇంజక్షన్





చేస్తానని చెప్పడంతో మక్కికి వేయాలని మహిళ చెప్పినా ఈ ఇంజెక్షన్ నరానికే వేయాలని ఏమీ కాదని ఆర్ఎంపీ వైద్యుడు నరానికి ఇంజెక్షన్ వేశాడు. వెంటనే మూర్ఛ వచ్చి మహిళ పడిపోయింది. మహిళ వెంట వచ్చిన ఆమె కుమారుడు బాలకృష్ణ ఆందోళన చెందగా ఇంజెక్షన్ వల్ల మబ్బు వచ్చి ఉంటుందని కంగారు పడవలసిన అవసరం ఏం లేదని ఆ ఆర్ఎంపీ వైద్యుడు అతనితో చెప్పడం జరిగింది. అయితే మహిళ నోటినుండి నురగ వస్తూ అచేతనంగా ఉండడంతో పసిగట్టిన ఆర్ఎంపీ వైద్యుడు గుట్టుగా అంబులెన్స్ కు ఫోన్ చేసి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడంతో హుటాహుటిన కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే సుబ్బ లక్ష్మమ్మ మృతి చెందింది.

భర్త బుర్రా బాలస్వామి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సి.రమణయ్య తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో కూడా ఈ ఆర్ఎంపీ చేసిన వైద్యం పలువురికి వికటించిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మహిళ మృతికి కారణమైన ఆర్ఎంపీ వైద్యుడు దస్తగిరిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మృతురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం అ వైద్యుడు పరారీలో ఉన్నాడు.

# హనుమజ్జయంతి



మనగళం శ్రీశైలం : హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఈ రోజు (22.05.2025) శ్రీ ఆంజనేయస్వామివారికి విశేషపూజలు నిర్వహించబడ్డాయి. శ్రీశైలంలోని పాతాళగంగమార్గంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారి ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. లోక కల్యాణం కోసం జరిపిన ఈ విశేషపూజలలో భాగంగా ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలలో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి, వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని అర్చకులు సంకల్పాన్ని చెప్పారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఆంజనేయస్వామి వారికి ఆయా సూక్తాలతో పంచామృతాభిషేకం, జలాభిషేకం జరిపించబడ్డాయి. తరువాత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తరపూజ, నాగవల్లిదళపూజ (ఆకుపూజ), వడమాల సమర్పణ, పుష్పార్చన జరిపించబడ్డాయి. కాగా తెలంగాణా రాష్ట్రం, హన్మకొండ జిల్లా, ఆత్మకూరు మండలం, చౌళ్ళపల్లి గ్రామానికి చెందిన పలువురు హనుమదీక్షా భక్తులు ఈ రోజు శ్రీశైలంలో ప్రసన్నాంజనేయ స్వామి వారికి ఇరుముడిని సమర్పించి దీక్షా విరమణ చేశారు.



# ప్రజలకు దూరం అవుతున్న దూరవిద్యా!

**- నిలిచిపోయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లు**

**- ఏపీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్**

మన గళం (ఆదోని) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంతోమంది తల రాతలు మార్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ. రాష్ట్రం విడిపోయిన తర్వాత 10 సంవత్సరాలు అతి కష్టంగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సేవలందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూర విద్యా కేంద్రం పాలకుల నిర్లక్ష్యంతో మూతపడే స్థితికి చేరుతుంది. రాష్ట్ర విభజన నిబంధనల ప్రకారం, రాష్ట్రం విడిపోయిన తర్వాత పది సంవత్సరాల పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూర విద్యా కేంద్రం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడిగా కొనసాగేది. పది సంవత్సరాల అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు గురించి పట్టించుకోకపోవడంతో ఈ ఓపెన్ యూనివర్సిటీ సేవలు ఆంధ్రప్రదేశ్ లో నిలిచిపోయాయి. ఉన్నత చదువులు చదవాలనుకుంటున్న నిరుపేద నిరుద్యోగులు, ఉద్యోగస్తుల కలలు కలగానే మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు.



ఈ సంఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు స్పందిస్తూ ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో ఉండేదని ఉమ్మడి రాష్ట్ర విభజన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలపాటు యూనివర్సిటీని అనుబంధంగా కొనసాగించారని . 2024 సంవత్సరం నాటికి విభజన చట్టం ఒప్పందం సమయం తీరిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం సంవత్సరం క్రితమే అప్పటి వైసిపి ప్రభుత్వానికి నోటీసు పంపించిందని అయితే గత ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని దీంతో విద్యార్థుల విద్యా భవిష్యత్తు దెబ్బతిందని, నేడు కూటమి ప్రభుత్వం యూనివర్సిటీ ఏర్పాటుకు శ్రద్ధ చూపాలను కోరారు. యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటుచేసి అడ్మిషన్లను ప్రారంభించాలన్నారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ వెంటనే స్పందించి ఆంధ్రప్రదేశ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయించాలని విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్,

లింగప్ప, మల్లి కోరారు.






# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (22.05.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ,

అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది

# శ్రీశైల దేవస్థానానికి భారీ విరాళం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (22.05.2025) దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళంరూ.2,00,000/- విరాళం గో సంరక్షణకు రూ. 1,00,000/-లను శ్రీ ఎం. శివాజీ, హైదరాబాదు వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

దేశద్రోహుల భరతం పట్టాలి

జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో, చక్కటి ఉచ్చారణతో, మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తిసామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్‌గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లోపడింది. ఆమె పాకిస్తానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతోపాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయటపడినట్లు తెలుస్తోంది. మనదేశంలో బతుకుతూ తన ట్రావెలర్ యూట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకొని, వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్‌ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమెపై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతున్నది.ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచరించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్‌కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు. ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు సంపాదించుకోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రుదేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా, పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హొటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపారు. ఆమె తెగువతనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్‌పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులుకాని, వ్యక్తుల పరిచయాలు కాని లేనని పాక్ రహస్య గూఢవార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపినట్లు తెలిసింది. పాకిస్తానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది.

ఆ దిశగా పరిశోధన సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు, యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం మునుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్తాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్తాన్‌ను అదే పనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు, విందులు, వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట. అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహవాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్‌లో కూడా ఆమె యూట్యూబర్‌గా పర్యటించినట్లు కొందరు ప్రముఖులతో పరిచ యాలు పెంచుకున్నట్లు వెల్లడైంది. దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్తాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు, యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతున్నది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.

# జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించండి






– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు, జిల్లాలో ఉన్న చిన్ననీటిపారుదల చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, తదితర పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వాటర్ బాడీస్ కు సంబంధించిన రిపేర్, రెనొనోవేషన్, రెస్టోరేషన్ (ఆర్ ఆర్ ఆర్) స్కీం జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్‌ఆర్‌ఆర్ స్కీం కింద చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.. ఆర్‌ఆర్‌ఆర్ స్కీం ద్వారా కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్రం నుండి 40 శాతం నిధులతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఉన్న చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, ఎమ్ఐ వర్క్స్ డివిజన్ ఈఈ శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రక్షణ చట్టాన్ని త్వరలో నే అమలు చేస్తాం

**– కూటమి ప్రభుత్వం బీసీ ల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించింది**

**– జిల్లా మిని మహానాడు లో ఎం.పి బస్తిపాటి నాగరాజు**




మనగళం, కర్నూలు :ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన బీసీ రక్షణ చట్టాన్ని త్వరలోనే అమలు చేస్తామని కర్నూలు ఎం.పీ బస్తిపాటి నాగరాజు అన్నారు. నగర శివారులోని కమ్మ సంఘం కల్యాణ మండపంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యలో నిర్వహించిన జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం. పి నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం బీసి లను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించరు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులాల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులను కేటాయించిందన్నారు. ఎన్నికల్లో సైతం బీసీ లకు అధిక సీట్లు ఇచ్చింది టిడిపినేనన్నారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని, ఈ చట్టం ద్వారా బీసీ లకు అన్ని విదాలుగా రక్షణ కలుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆ నాడు ఎన్.టి.ఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని బీ సీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమవుతుందన్నారు..ఇక జిల్లాను ఇరిగేషన్ పరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్న ఎం.పి , నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం కలసి కట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి , మాజీ మంత్రి కే ఈ ప్రభాకర్ , ఆలూరు ,మంత్రాలయం టిడిపి నియోజకవర్గాల ఇంచార్జీ లు వీరభద్ర గౌడ్, రాఘవేంద్ర రెడ్డి , వివిధ కార్పొరేషన్ చైర్మన్లు , డైరెక్టర్లు , పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడుమూరులో బిజెపి తెలుగుదేశం జనసేన కలిసి తిరంగా ర్యాలీ



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు జాతీయ భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర బిజెపి శాఖ సూచన మేరకు కర్నూల్ పార్లమెంటు మరియు కోడుమూరు మండలంలో ఈరోజు అనగా 22 తారీకు మే నెల 20 సంవత్సరమున కుటుంబ పార్టీలైన బిజెపి తెలుగుదేశం జనసేన కలిసి తిరంగా ర్యాలీ చేయడం జరిగినది. ర్యాలీలో జాతీయ జెండాలు పట్టుకొని మన త్రివిధ దళాలు సైనికులకు మరియు మన గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి మద్దతుగా ఈ ర్యాలీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చినటువంటి శ్రీ మురళి నాయుడు ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి 145 కోట్ల ప్రజలు కుల మత ప్రాంతీయ వ్యత్యాశలకు అతీతంగా భారతీయులంతా ఒకటే అందరు కూడా సైనికులకు వందనాలు తెలియజేస్తూ వారికి అండగా మేము ఉంటామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షులు శ్రీ మహేష్ నాయుడు ముందుండి నడిపించాడు. ఈ కార్యక్రమంలో ఇతర బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారు. వీటితోపాటు టిడిపి నాయకులు టౌన్ అధ్యక్షుడు ఎలా నాయుడు మరియు మండల ప్రధాన కార్యదర్శి రవీంద్ర గౌడ్ ఇతరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు రాము మరియు బాలకృష్ణ గౌడ్ వారి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సైనికులకు అదేవిధంగా ప్రధానమంత్రి కి మద్దతుగా సెల్యూట్ చేశారు.

# ఘనంగా హనుమాన్ జయంతి .




మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజవర్గం అవుకు పట్టణంలోనీ ఆంజనేయ స్వామి గుడి, రాములవారి గుడి నందు గురువారం హనుమాన్ జయంతి వైభవంగా ముగిసినది. హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. దర్శనార్థం వచ్చినా భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందించారు.

# భక్తులకు అన్నదానం..కాటసాని రామిరెడ్డి

మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లి పట్టణంలోని రవ్వల కొండ సమీపం లోని శ్రీ శ్రీ శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం బనగానపల్లె నియోజకవర్గ%శీ% మాజీ శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి, సతీమణి కాటసాని జయమ్మ లు దేవాలయం కు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. బనగానపల్లె పట్టణం రవ్వలకొండ సమీపంలోని శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రీ హనుమాన్ జయంతి మహెూత్సవ వేడుకలు సందర్భంగా స్వామివారిని దర్శించుకుని కాటసాని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభం

మన గళం దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాల మధ్య మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీనికి తోడు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్, ఐటీసీ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను కిందికి లాగుతుండటంతో ప్రారంభంలోనే 400 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ క్రమంగా నష్టాల్లోకి జారుకుంటోంది. గురువారం ఉదయం 9 గంటల 26 నిముషాలకు సెన్సెక్స్ 678 పాయింట్ల నష్టంతో 80,918 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 207 పాయింట్ల నష్టంతో 24,605 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో.. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ఎంఅండ్‌ఎం, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, మారుతీ సుజుకీ, రిలయన్స్ ఇండిస్టీస్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, ఎన్టీపీసీ మాత్రమే లాభాల్లో కదలాడుతున్నాయి.

# పూల్‌మఖానాని ఇలా తింటే ఎన్ని లాభాలో ?



మన గళం ఎండాకాలంలో శరీరాన్ని చల్లబరిచే ఆహారాలు తీసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వాటిలో మఖానా కూడా అతి ముఖ్యమైనది. మఖానా తీసుకోవడం వల్ల వేసవి తాపం నుంచి శరీర ఉష్ణోగ్రతని తగ్గించి చల్లదనం అందుతుంది. అంతేకాదు.. మఖానా పుష్కలమైన పోషకాలు నిండి ఉంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్‌లు సమృద్ధిగా ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. మఖానీ పూర్తి లాభాలను పొందాలంటే తినే విధానం తప్పనిసరిగా తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పూల్ మఖానా.. ఇది కూడా డ్రై ఫ్రూట్స్‌లాంటిదే. వీటిలో ఎన్నో గొప్ప ఔషధ గుణాలు ఉన్నాయి. అందుకే, వీటిని పలు రకాల మందుల తయారీలో కూడా వాడతారని నిపుణులు చెబుతున్నారు.. వీటితో కలిగే లాభాలను పూర్తిగా పొందాలంటే మఖానాని పాలలో నానబెట్టి తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మఖానాను పాలలో నానబెట్టి తింటే పాలలోని ప్రోటీన్, కాల్షియం, మఖానాలోని ఫైబర్‌తో కలిసి సూపర్‌ఫుడ్‌గా మారుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగ్గా మారుతుంది. శరీరానికి అన్నీ పోషకాలు అందుతాయి. దీని వల్ల బాడీ ఎనర్జీగా కూడా ఉంటుంది. పాలలో నానబెట్టిన మఖానా తినటం వల్ల ఆరోగ్యంతో పాటు చర్మానికి కూడా లాభాలు ఉన్నాయి. మఖానా బ్లడ్ షుగర్ లెవల్స్‌ని సరి చేస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అంతేకాదు, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ బాడీలోని ఆక్సిడెటీవ్ స్ట్రెస్‌ని తగ్గించి ఒత్తిడిని దూరం చేస్తాయి. దీని వల్ల గుండెపై అదనపు భారం కూడా తగ్గుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. పాలు, మఖానాని కలిపి తీసుకుంటే శరీరానికి కావాల్సిన ప్రోటీన్ సులభంగా అందుతుంది. దీంతో కండరాలు దృఢంగా మారుతాయి. మఖానాలోని కార్బోహైడ్రేట్స్, పాలలోని సహజ చక్కెరలు శక్తిని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. పాలు, మఖానా కలిపి తీసుకుంటే ఎనర్జీ లెవెల్స్ ఒక్కసారిగా పెరుగుతాయి. బరువు తగ్గాలనుకునేవారు ఆహారంలో మఖానా పాలను చేర్చుకోవాలి. ఇది తక్కువ కేలరీల కంటెంట్‌ను కలిగి ఉంటుంది. మఖానా పాలు శక్తి బూస్టర్‌గా పనిచేస్తుంది. మీరు రోజంతా పని ఒత్తిడితో అలసిపోతే పూల్‌మఖానా, పాలతో తీసుకోవటం వల్ల మీకు తక్షణ శక్తి లభిస్తుంది. మఖానాను పాలలో కలిపి తీసుకోవడం వల్ల వాపు, మలబద్ధకం, కడుపు నొప్పి మొదలైన సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

# ఒక్క ముక్క తింటే చాలు..
# నిద్ర బాగా పడుతుంది..!



మన గళం నేటి కాలంలో నిద్రలేమి సమస్య సర్వసాధారణంగా మారిపోయింది. ఎందుకంటే.. చాలా మంది ఎంత ప్రయత్నించినా రాత్రిపూట నిద్రపట్టక అవస్థలు పడుతుంటారు. అలాంటి వారికి రాత్రంతా అటు ఇటు భూజాలను మారుస్తూ నిద్రలేమితో ఆయాసపడుతూ ఉంటారు. అలాంటి వారికి ఆహారంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా నిద్రలేమి సమస్యను పరిష్కరించవచ్చు అంటున్నారు వైద్య నిపుణులు. కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం ద్వారా నిద్రలేమి సమస్యను దూరం చేసుకోవచ్చు అని చెబుతున్నారు. అవకాడోలో కూడా మెగ్నీషియం లభిస్తుంది. పోషకాల పరంగా, అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. దీనిని నిమ్మకాయ మరియు ఉప్పుతో సలాడ్ లాగా తినవచ్చు లేదా సుగంధ ద్రవ్యాలతో గుజ్జు చేసి బ్రెడ్ మీద వ్యాప్తి చేయవచ్చు. దీన్ని సేవిస్తే రాత్రి పడుకున్న వెంటనే నిద్రపోతుంది. మఖానా మెగ్నీషియం మంచి మూలం. దీన్ని నెయ్యి, ఉప్పు, ఎండుమిరియాలతో తేలికగా వేయించి తినవచ్చు. మఖానా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. నిద్రలేమికి ఇది ఉత్తమ ఔషధం.కొబ్బరి నీరు మెగ్నీషియం, పొటాషియం మంచి మూలం. ఇది కండరాలను సడలించడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరం విశ్రాంతి పొందుతుంది. హాయిగా నిద్రపడుతుంది. చిలగడదుంపలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రాత్రి భోజనానికి ముందు తినడం బెస్ట్ ఫుడ్ అవుతుంది. రాత్రి భోజనంలో చిలకడదుంప తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది. పైగా ఇది బాగా నిద్రపోవడానికి కూడా సహాయపడుతుంది. గోరువెచ్చని పాలల్లో దాల్చిన చెక్క పొడిని కలుపుకుని తాగడం వల్ల కూడా నిద్రలేమి సమస్య దూరం అవుతుంది. బెడ్‌పై వాలగానే త్వరగా గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల నిద్రలేమి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. త్వరగా సమస్య తగ్గి నిద్రలోకి జారుకుంటారు.

# మౌనమే మంచిది!




'మౌనం.. మంచి భాషణం' అంటారు పెద్దలు. అతిగా మాట్లాడటమే అనేక అనర్థాలకు కారణమని చెబుతుంటారు. కాబట్టి, కొన్ని సందర్భాల్లో మౌనంగా ఉండటమే చాలా గొప్ప మేలని అంటుంటారు. తాజాగా, మానసిక నిపుణులు కూడా అదే చెబుతున్నారు. కొన్ని కీలక సందర్భాల్లో మౌనంగా ఉండటం వల్ల.. నాడీవ్యవస్థ మరింత ఎక్కువగా ప్రభావితం అవుతుందని అంటున్నారు. మెదడులోని 'హిప్పోకాంపస్'లో కొత్త కణాల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందనీ పేర్కొంటున్నారు. ఈ హిప్పోకాంపస్ కొత్త విషయాలను నేర్చుకోవడం, జ్ఞాపకశక్తిలో కీలకంగా వ్యవహరించే నిర్మాణం. స్వల్పకాలిక జ్ఞాపకాలను దీర్ఘకాలిక జ్ఞాపకాలుగా మారుస్తుంది. మౌనంగా ఉండటం వల్ల సరైన నిర్ణయాలు తీసుకోవడానికీ, భావోద్వేగాల్ని నియంత్రించడానికీ కావాల్సిన సమయం కూడా దక్కుతుంది. సోషల్ సైకాలజీలోనూ మౌనం ఓ శక్తిమంతమైన సందేశంగా పనిచేస్తుంది. తక్కువగా మాట్లాడే వాళ్లే ప్రతికూల పరిస్థితుల్ని ఎక్కువగా నియంత్రించుకుంటారని మానసిక నిపుణులు చెబుతున్నారు.

కౌన్సెలింగ్ సమయంలోనూ మౌనాన్ని ఓ టెక్నిక్‌గా వాడుతూ.. క్లయింట్‌ను మరింత లోతుగా అర్థం చేసుకుంటామని సైకాలజిస్టులు అంటున్నారు. ముఖ్యంగా, దంపతుల మధ్య వాగ్వాదాలు జరిగేటప్పుడు ఎవరో ఒకరు మౌనంగా ఉండటమే తెలివైన నిర్ణయం. దీనివల్ల పరిస్థితుల్ని మరింత మెరుగ్గా అర్థం చేసుకోవడానికి, పరిష్కార మార్గాలను అన్వేషించడానికి అవకాశం దక్కుతుంది.

అలాకాకుండా.. ఇద్దరూ మాటకు మాట పెంచుకుంటూ పోతే.. పరిస్థితులు మరింత దిగజారతాయి. వృత్తిపరమైన సమావేశాల్లోనూ సందర్భం గురించి తెలియనప్పుడు మౌనంగా ఉండిపోవడమే మంచిది. ఇలాంటి సమయాల్లో వేరేవాళ్లు చెబుతున్నది వినడం, నేర్చుకోవడమే తెలివైన పని. చూశారా. ప్రతిసారీ మన భావాల్ని మాటల్లోనే వ్యక్తపరచాల్సిన అవసరంలేదు. కొన్నిసార్లు మౌనంగా ఉండటం కూడా మంచిదే!

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే..!



మన గళం అలా చేయడం వల్ల మూత్రం ద్వారా శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయని అంటున్నారు.. దీనివల్ల కిడ్నీ స్టోన్స్, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. ముదురు పసుపు పచ్చ రంగు మూత్రం, చాలా తక్కువగా మూత్రానికి వెళ్లడం, నోరు పొడిబారడం, అలసట మీరు డీహైడ్రేషన్‌కు గురయ్యారన్నదానికి సంకేతాలు అంటున్నారు.శరీరంలోని మలినాలను బయటకు పంపించే కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఓ పరిమిత మొత్తంలో నీళ్లు తాగాలని వైద్య ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. రోజుకు తగినంత నీళ్లు తాగితేనే కిడ్నీలు మలినాలను తొలగించి, శరీరంలో ద్రవాల స్థాయిని బ్యాలెన్స్ చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఇది సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడుతుందని అంటున్నారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 2 నుంచి 3 లీటర్ల అంటే 8 నుంచి 12 గ్లాసుల నీళ్లు తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలా చేయడం వల్ల మూత్రం ద్వారా శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయని అంటున్నారు.. దీనివల్ల కిడ్నీ స్టోన్స్, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. ముదురు పసుపు పచ్చ రంగు మూత్రం, చాలా తక్కువగా మూత్రానికి వెళ్లడం, నోరు పొడిబారడం, అలసట మీరు డీహైడ్రేషన్‌కు గురయ్యారన్నదానికి సంకేతాలు అంటున్నారు. ఆరోగ్యకరమైన మూత్రం లేత పసుపు రంగులో ఉంటుంది. రోజుకు కనీసం ఆరు నుంచి 8 సార్లు మూత్రవిసర్జనకు వెళ్లడం ఆరోగ్యకరం. నీళ్లు మరీ ఎక్కువగా తాగినా ప్రమాదమే. అంటే రోజుకు 4 లేదా 5 లీటర్లకు మించి నీళ్లు తాగితే శరీరంలోని ముఖ్యమైన ఖనిజాలు కూడా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీలపై భారం కూడా పెరుగుతుంది. కిడ్నీల కోసం రోజూ కేవలం మంచి నీళ్లే ఎక్కువగా తాగడం మంచిది. షుగర్ ఎక్కువగా ఉన్న డ్రింక్స్, ఆల్కహాల్, అతిగా కెఫీన్ తీసుకోవడం కిడ్నీలను దెబ్బ తీస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సందీప్ వంగా చేసింది ముమ్మాటికీ రైటే



మన గళం బాలీవుడ్ మార్కెట్ కోసమో లేదా తెలుగులో సరైన ఆప్షన్ లేకపోవడమో హిందీ హీరోయిన్లను తీసుకోవడం టాలీవుడ్ లో ఎప్పటి నుంచో జరుగుతున్నదే. ఇది తప్పేం కాదు. కాకపోతే వాళ్ళ గొంతెమ్మ కోరికలను నెరవేర్చుకుంటూ పోవడం వల్ల నిర్మాతల మీద విపరీతమైన భారం పడిన సందర్భాలు బోలెడున్నాయి. చాలా మటుకు అవి బయటికి రాలేదు. ఎందుకొచ్చిన తలనెప్పి లెమ్మని ఊరుకున్న ప్రొడ్యూసర్లే ఎక్కువ. కానీ సందీప్ రెడ్డి వంగా నేనా తరహా కాదని నిరూపిస్తున్నారు. ప్రభాస్ స్పిరిట్ నుంచి దీపికా పదుకునేని తప్పించారనే వార్త నిన్న రాత్రి నుంచి సోషల్ మీడియాని ఊపేస్తోంది. కారణాలు వింటే సందీపే రైటంటారు. ఇన్ సైడ్ రిపోర్ట్స్ ప్రకారం దీపికా పదుకునే స్పిరిట్ టీమ్ ముందు చాలా డిమాండ్స్ పెట్టిందట. రోజు ఆరుగంటలకు మించి పని చేయకపోవడం, వంద రోజుల్లోనే తన పార్ట్ మొత్తం పూర్తి చేయాలని చెప్పడం, ఒకవేళ అంతకన్నా ఎక్కువైతే భారీ మొత్తంలో పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయడం, తనతో పాటు వ్యక్తిగత స్టాఫ్ కు ముంబై నుంచి షూటింగ్ జరుగుతున్న ప్రాంతాలకు సంబంధించిన విపరీతమైన ఖర్చులు వగైరా ఇలా పెద్ద లిస్టు పెట్టిందట. దీంతో ఇదంతా జరిగే పని కాదని భావించిన సందీప్ వంగా వెంటనే ఆమెతో కాంట్రాక్ట్ రద్దు చేసుకుని కొత్త ఆప్షన్ చూసే పనిలో పడ్డారని అంతర్గత సమాచారం. నిజానికి సందీప్ వంగా కొత్త మొహాలకు ప్రాధాన్యం ఇస్తాడు. అర్జున్ రెడ్డిలో చేసింది అదే. కానీ కబీర్ సింగ్, యానిమల్ హిందీ సినిమాలు కావడంతో ఇమేజ్ ఉన్న కియారా అద్వానీ, రష్మిక మందన్నను తీసుకున్నాడు. స్పిరిట్ కి సైతం అదే ఫాలో అవ్వాలని అనుకున్నారట. తీరా చూస్తే దీపికా డిమాండ్లకు చిరాకొచ్చి మనసు మార్చుకున్నారని అంటున్నారు.

# ఇలాంటి సినిమాలు అవసరం



మన గళం : రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్‌లో రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో, హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకం పై రూపేష్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ నెల 30న ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ కూడా ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేశాయి.'మళ్లీ రావా', 'దేవదాస్', 'పరంపర' ప్రాజెక్ట్‌లతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న ఆకాంక్ష సింగ్ ఇందులో కథానాయికగా నటించారు. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె బుధవారం మీడియాతో ముచ్చటించారు.

దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు ఇప్పుడు ఇలాంటి కథలు అవసరం అనే ఫీలింగ్‌తో నటించటానికి అంగీకరించాను. ఈ సినిమాలో జానకి అనే పాత్రలో కనిపిస్తాను. ఓ గ్రామీణ అమ్మాయి పాత్ర నాది. టెంపుల్ ట్రెజరర్‌గా నటించాను. అచ్చమైన తెలుగమ్మాయిగా ఈ చిత్రంలో కనిపిస్తాను. అయితే ఇందులో నేను కేవలం రెగ్యులర్ హీరోయిన్ పాత్రలో కనిపించను. నా క్యారెక్టర్‌లో ఎన్నో షేడ్స్ ఉంటాయి. అవన్నీ నేను ఇప్పుడే చెప్పలేను. వాటిని మీరు సినిమాలోనే చూడాలి.ఈ చిత్రం అద్భుతంగా ఉంటుంది. టెక్నికల్‌గానూ హై స్టాండర్డ్స్‌లో ఉంటుంది. పాటలు, మ్యూజిక్ అందరినీ కదిలిస్తుంది. ప్రతీ పాటకు ఓ ఎమోషన్ ఉంటుంది. ఇళయరాజా పాటలు ఎప్పటికీ నిలిచిపోతాయి. 'షష్టి పూర్తి' అనేది కేవలం షష్టి పూర్తి గురించే ఉండదు. అన్ని రకాల అంశాలు ఉంటాయి.'బెంచ్ లైఫ్'లో నేను రాజేంద్ర ప్రసాద్‌తో నటించాను. మళ్లీ ఈ చిత్రంలో నటించాను. మా నిర్మాత రూపేష్ చాలా మంచి వ్యక్తి. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంది. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ ఈ చిత్రానికి న్యాయం చేశారు. మా దర్శకుడు పవన్‌కు ఓ క్లారిటీ, విజన్ ఉంది.

# 'హరి హరమల్లు అందరినీ అలరిస్తుంది'



మన గళం 'పవన్‌కళ్యాణ్‌బీ నిధి అగర్వాల్ జంటగా నటించిన చిత్రం 'హరి హర వీరమల్లు' నుంచి మూడో గీతం 'అసుర హననం' పాట బుధవారం విడుదలైంది. పాట ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కీరవాణి మాట్లాడుతూ 'హరి హర వీరమల్లు' సినిమాతో నా ప్రయాణం ఐదేళ్ల క్రితం రాధాకృష్ణ ( క్రిష్)తో మొదలైంది, ఇప్పుడు జ్యోతికృష్ణతో పూర్తవుతుంది. నేను చాలా మంది దర్శకులను చూశాను. కానీ, తక్కువమందిలో ఉండే అరుదైన క్వాలిటీ జ్యోతిలో ఉంది. వేగంగా నిర్ణయం తీసు కుంటాడు, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటాడు. ఎడిటింగ్, గ్రాఫిక్స్, మ్యూజిక్ అన్ని పనులు ఒక్కడే చూసుకుంటూ నిద్రాహారాలు మాని ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. ఇండస్ట్రీలో వివాద రహితుడిగా ఎ.ఎం. రత్నం గారికి పేరుంది. లిరిక్ రైటర్‌గా ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ని. ఈ సినిమా రూపంలో ఎ.ఎం. రత్నం గారికి మరో భారీ విజయం సొంతం అవుతుందని విశ్వసిస్తున్నాను. నిర్మాత దయాకర్ నాకెంతో గౌరవం. ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంతో ఉంది. రాంబాబు లాంటి మంచి గీత రచయితను నాకు జ్యోతికృష్ణ పరిచయం చేశారు. నిధి అగర్వాల్ తన పాత్రను చక్కగా పోషించింది. పవన్ కళ్యాణ్‌ని మీరంతా పవర్ స్టార్ అంటారు. నేను మూర్తీభవించిన ధర్మాగ్రహం అంటాను. ఆగ్రహం మనందరికీ వస్తుంది. కానీ సమాజం కోసం వచ్చేది ధర్మాగ్రహం. ఆయనకు మాత్రమే సరిపోయేలా 'హరి హర వీరమల్లు'ను తీర్చిదిద్దారు. జయాపజయాలతో సంబంధం లేకుండా దూసుకుపోయే కార్చిచ్చు పవన్ కళ్యాణ్. కార్చిచ్చు మీద ఎంత వాన పడినా అది ఆగదు.

# విజయ్ మూవీకి బజ్ లేదేంటి



మన గళం తెలుగులో ఉప్పెన, విడుదలతో మనకూ దగ్గరైన విజయ్ సేతుపతి కొత్త సినిమా ఏస్ ఎల్లుండి విడుదల కానుంది. కానీ కనీస స్థాయిలో బజ్ లేకపోవడం బయ్యర్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకంటే మహారాజా లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వస్తున్న మూవీ అంటే ఎంత లేదన్నా ఓ మాదిరి అంచనాలుంటాయి. కానీ దానికి భిన్నంగా ఏస్ చాలా సైలెంట్ గా వస్తోంది. సప్తసాగరాలు దాటి సైడ్ ఏబి హీరోయిన్, జూనియర్ ఎన్టీఆర్ సరసన డ్రాగన్ చేస్తున్న రుక్మిణి వసంత్ హీరోయిన్ కావడం ఎలాంటి ప్లస్ కాలేకపోతోంది. ఆర్ముగ కుమార్ దర్శకత్వంలో ఆయనే స్వంతంగా భారీ బడ్జెట్ తో నిర్మించారు. ట్రైలర్ కంటెంట్ చూస్తే ఆసక్తికరంగానే అనిపించింది. బోల్ట్ కాశి అనే వ్యక్తి జీవితంలో చాలా పెద్ద గతం ఉంటుంది. అదేంటో తెలుసుకోవడానికి చుట్టుపక్కల వాళ్ళు ఎంత ప్రయత్నించినా సాధ్యపడదు. అయితే కాశి ఒక పెద్ద ప్లాన్ తో ఉంటాడు. దేశవిదేశాలు తిరిగి దాన్ని నెరవేర్చుకునే క్రమంలో జూదం ఆడే మాఫియా ప్రపంచంలో అడుగు పెడతాడు. ఈ పాయింట్ మీద ఏస్ నడుస్తుంది. బ్యాక్ డ్రాప్ సీరియస్ గా అనిపిస్తున్నా యోగిబాబుతో కావాల్సిన ఫన్ చేయించడంతో పాటు యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్ బాగానే జొప్పించినట్టు అనిపిస్తోంది. డియర్ కామ్రేడ్ ఫేమ్ జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు. ఏస్ కు బాక్సాఫీస్ దగ్గర పోటీలేని వాతావరణం కలిసి వచ్చేలా ఉంది. కాకపోతే హైప్ ఇంత తక్కువగా ఉండటం వల్ల ఓపెనింగ్స్ తేవడం అనుమానంగానే ఉంది. మహారాజా లాగా యునానిమాస్ టాక్ వస్తే మెల్లగా పికప్ కావొచ్చు.

# అభిషేక్ పోరెల్ ఔటా..?



మన గళం ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన కీలక మ్యాచ్‌లో ఓ వివాదాస్పద స్టంపింగ్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ క్యాపిటల్స్ యువ బ్యాటర్ అభిషేక్ పోరెల్ స్టంపింగ్ నిర్ణయం, ముంబై ఇండియన్స్ 59 పరుగుల తేడాతో సాధించిన విజయాన్ని కూడా పక్కకు నెట్టింది. ఈ సంఘటన థర్డ్ అంపైర్ నిర్ణయాలు, డీఆర్ఎస్ విశ్వసనీయతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. ముంబై నిర్దేశించిన 181 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో ఈ వివాదం చోటుచేసుకుంది. అప్పటికే ఢిల్లీ 27 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉంది. ఈ దశలో క్రీజులో ఉన్న అభిషేక్ పోరెల్‌ను ముంబై ఆఫ్‌స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ స్టంప్ చేశాడు. బంతి షార్ప్‌గా టర్న్ అవ్వడంతో పోరెల్ క్రీజు వదిలి ముందుకు రాగా, రికెల్టన్ మెరుపు వేగంతో బెయిల్స్ ఎగరగొట్టాడు. ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు నివేదించగా, సుదీర్ఘ పరిశీలన తర్వాత పోరెల్‌ను ఔట్‌గా ప్రకటించారు. అయితే, రిప్లేలు చూసిన అభిమానులు, విశ్లేషకులు థర్డ్ అంపైర్ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని యాంగిల్స్‌లో పోరెల్ పాదం బెయిల్స్ ఎగిరే సమయానికి గాల్లో ఉన్నట్లు కనిపించినా, మరికొన్ని కోణాల్లో అతని పాదం క్రీజు లోపల నేలకు ఆనినట్లు స్పష్టంగా కనిపించింది. ఇలాంటి క్లిష్టమైన సమయాల్లో సాధారణంగా 'బెనిఫిట్ ఆఫ్ డౌట్' బ్యాట్స్‌మన్‌కే దక్కుతుంది. కానీ, థర్డ్ అంపైర్ బ్యాట్స్‌మన్‌కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం వివాదానికి దారితీసింది. ఈ వివాదాస్పద వికెట్ మ్యాచ్‌పై తీవ్ర ప్రభావం చూపింది. పోరెల్ (6 పరుగులు) ఔటైన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ కోలుకోలేకపోయింది. ముంబై బౌలర్లు మిచెల్ సాంట్నర్ (3/11), జస్ప్రీత్ బుమ్రా (3/12) విజృంభించడంతో ఢిల్లీ 18.2 ఓవర్లలో 121 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా, ఢిల్లీ క్యాపిటల్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే, మ్యాచ్ ఫలితం కంటే అభిషేక్ పోరెల్ వివాదాస్పద స్టంపింగే ఎక్కువగా చర్చనీయాంశమైంది. ఐపీఎల్ వంటి మెగా టోర్నీలలో, అందులోనూ ప్లేఆఫ్స్ రేసును నిర్దేశించే కీలక మ్యాచ్‌లలో ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు రావడం ఆందోళన కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. థర్డ్ అంపైర్ల నిర్ణయాల్లో మరింత స్పష్టత, కచ్చితత్వం ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సంఘటన ఐపీఎల్‌లో అంపైరింగ్ ప్రమాణాలపై మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది.

# చెత్త రికార్డులో నంబర్ వన్ టీంగా ఢిల్లీ..?



మన గళం అక్షర్ పటేల్ నాయకత్వంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2025 ప్రయాణం ఒక రోలర్ కోస్టర్ రైడ్‌ను తలపించింది. అద్భుతమైన ఆరంభం, ఆకాశాన్నంటిన అంచనాలు, ఆపై అనూహ్యమైన పతనం, చివరకు ఒక చేదు రికార్డుతో నిష్క్రమణ. దీంతో ఐపీఎల్ హిస్టరీలోనే చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఒక మరపురానిది. అదే సమయంలో ఒక చేదు జ్ఞాపకాన్ని కూడా మిగిల్చింది. కొత్త కెప్టెన్ అక్షర్ పటేల్ నాయకత్వంలో టోర్నమెంట్‌ను అద్భుతంగా ఆరంభించిన ఢిల్లీ.. తొలి నాలుగు మ్యాచ్‌ల్లోనూ వరుస విజయాలు సాధించి చరిత్ర సృష్టించింది. ఈ ఘనమైన ఆరంభంతో జట్టు అభిమానుల్లో టైటిల్ ఆశలు చిగురించాయి. కానీ, ఆ తర్వాత కథ అడ్డం తిరిగింది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అక్షర్ జట్టును ముందుండి నడిపించాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్, ఆడిన మొదటి నాలుగు మ్యాచ్‌లలోనూ ప్రత్యర్థులను చిత్తు చేసి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. అక్షర్ పటేల్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి నాలుగు గేమ్స్‌లోనే జట్టును విజయపథంలో నడిపించడం విశేషం. ఈ విజయ పరంపరతో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. జట్టు కచ్చితంగా ప్లేఆఫ్స్‌కు చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. వరుసగా నాలుగు విజయాలతో ఢిల్లీ క్యాపిటల్స్ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. లీగ్ దశలో సగం మ్యాచ్‌లు ముగిసేసరికి (8 మ్యాచ్‌ల్లో 6 విజయాలు) పటిష్టమైన స్థితిలో ఉన్న జట్టు, ప్లేఆఫ్స్ బెర్తును సునాయాసంగా ఖాయం చేసుకుంటుందని అందరూ భావించారు. అయితే, ఐపీఎల్ అనూహ్య పరిణామాలకు మారుపేరని మరోసారి రుజువైంది. ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌లలో ఢిల్లీ క్యాపిటల్స్ అనూహ్యంగా తడబడింది. కీలక సమయాల్లో ఒత్తిడిని జయించలేక, వరుస ఓటములను చవిచూసింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపించింది. కీలక ఆటగాళ్లు ఫామ్ కోల్పోవడం, కొన్ని మ్యాచ్‌లలో అక్షర్ పటేల్ అనారోగ్యంతో అందుబాటులో లేకపోవడం (ఓ మ్యాచ్‌కు ఫాఫ్ డు ప్లెసిస్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు) కూడా జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపింది. అద్భుతమైన ఆరంభం లభించినప్పటికీ, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన కీలకమైన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఓటమిపాలు కావడంతో, ఢిల్లీ ప్రస్థానం లీగ్ దశతోనే ముగిసింది. దీంతో, ఐపీఎల్ చరిత్రలోనే ఒక చెత్త రికార్డును ఢిల్లీ క్యాపిటల్స్ తన పేరిట లిఖించుకుంది. ఐపీఎల్ చరిత్రలో తమ తొలి నాలుగు మ్యాచ్‌లు గెలిచి, ఆ తర్వాత ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించని మొట్టమొదటి జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ నిలిచింది. గతంలో ఆరు జట్లు (చెన్నై సూపర్ కింగ్స్ - 2008, డెక్కన్ ఛార్జర్స్ - 2009, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ - 2014, రాజస్థాన్ రాయల్స్ - 2015, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - 2021, రాజస్థాన్ రాయల్స్ - 2024) తమ తొలి నాలుగు మ్యాచ్‌లు గెలిచినప్పటికీ, ప్లేఆఫ్స్‌కు చేరుకున్నారు లేదా అంతకంటే మెరుగైన ప్రదర్శన చేశారు. కానీ, ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం ఈ అద్వితీయమైన ఆరంభాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. అక్షర్ పటేల్ నాయకత్వంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2025 ప్రయాణం ఒక రోలర్ కోస్టర్ రైడ్‌ను తలపించింది. అద్భుతమైన ఆరంభం, ఆకాశాన్నంటిన అంచనాలు, ఆపై అనూహ్యమైన పతనం, చివరకు ఒక చేదు రికార్డుతో నిష్క్రమణ. ఐపీఎల్‌లో ఏ జట్టుకైనా నిలకడ ఎంత కీలకమో ఈ పరిణామం మరోసారి స్పష్టం చేసింది. ఈ సీజన్ ఫలితాలు ఢిల్లీ జట్టుకు, అక్షర్ పటేల్ కెప్టెన్సీకి ఒక గుణపాఠంగా నిలుస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

# ఐపీఎల్ హిస్టరీలో మాన్‌స్టర్ రికార్డు..



మన గళం వైభవ్ సూర్యవంశీ ఈ ఆటగాడు వయసులో చిన్నవాడే, కానీ తన ఆటతో దిగ్గజాలను కూడా విస్మయానికి గురి చేస్తున్నాడు. దానికి రుజువుగా సిక్సర్ల వర్షం కురిపించి ఐపీఎల్ రికార్డును సమం చేసిన ఆ 122 బంతులే అనడంలో ఎలాంటి సందేహం లేదు. వైభవ్ సూర్యవంశీ ఏ 122 బంతులు ఆడాడు, ఏ రికార్డు సృష్టించాడు అని మీరు ఆలోచిస్తున్నారా? అక్కడికే వస్తున్నాం. ఈ ఘనతను ఐపీఎల్‌లో చేసిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2025 (ఇరా 2025) లో రాజస్థాన్ రాయల్స్ ప్రయాణం ముగిసింది. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ 122 బంతులను ఎదుర్కొని 252 పరుగులు చేశాడు. ఈ పరుగుల సమయంలో వైభవ్ సూర్యవంశీ 206.55 స్ట్రైక్ రేట్‌తో కొట్టిన సిక్సర్ల సంఖ్య అతని పేరును రికార్డు పుస్తకాలలో నమోదు చేసింది. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2025లో 122 బంతుల్లో 24 సిక్సర్లు కొట్టాడు. 20 ఏళ్లకు ముందు ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును సమం చేశాడు. రిషబ్ పంత్ కూడా 20 ఏళ్లకు ముందు అదే సంఖ్యలో సిక్సర్లు కొట్టాడు. అయితే, ఐపీఎల్ 2025లో వైభవ్ సూర్యవంశీ కేవలం 122 బంతుల్లో సాధించిన దానికంటే, ఐపీఎల్ 2017లో పంత్ 99 బంతులు ఎక్కువగా ఆడాడు. అతను 221 బంతులు ఎదుర్కొన్నాడు. వైభవ్ సూర్యవంశీకి కేవలం 14 ఏళ్లు. అంటే అతనికి 20 ఏళ్లు నిండడానికి ఇంకా 6 సంవత్సరాలు ఉన్నాయి. అంటే, అంతకు ముందు అతను ఐపీఎల్ ఆడటానికి 5 సీజన్లు ఉంటాయి. ఇప్పుడు, అతను ఐపీఎల్ 2025లో కేవలం 7 మ్యాచ్‌లు ఆడి 24 సిక్సర్లు కొడితే, తదుపరి ఐపీఎల్ సీజన్లలో అతను పూర్తి మ్యాచ్‌లు ఆడతానుకుంటే, ఎన్ని సిక్సర్లు బాదుతాడో ఊహించలేం. ఈ విధంగా, అతను ఆడే 5 సీజన్లలో ఒకదానిలో, 20 ఏళ్లు నిండకముందే, అతను ఖచ్చితంగా పరుగుల వర్షం కురిపిస్తాడనే సందేహం లేదు. దీంతో అద్భుతమైన రికార్డు సృష్టించే ఛాన్స్ ఉంది. ఇది బహుశా ఐపీఎల్‌లో ఎప్పటికీ బద్దలు కొట్టబడని రికార్డు అవుతుంది.

# ఆ ఇద్దరు రాజస్తాన్‌కు దండగే..?



మన గళం ఐపీఎల్ 2025 సీజన్‌లో ఎన్నో అంచనాలతో అడుగుపెట్టిన రాజస్థాన్ రాయల్స్.. ఇటు అభిమానులను, అటు ఫ్రాంచైజీకి తీవ్ర నిరాశను మిగిల్చింది. ముఖ్యంగా కీలక ఆటగాళ్ల పేలవ ప్రదర్శన కారణంగా పాయింట్ల పట్టికలో 9వ స్థానంతో సర్దిపెట్టుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ రాజస్థాన్ రాయల్స్ జట్టుకు, అభిమానులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన జట్టు, కీలక ఆటగాళ్ల పేలవ ప్రదర్శన కారణంగా పాయింట్ల పట్టికలో 9వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా, జట్టు యాజమాన్యం ఎంతో నమ్మకం ఉంచి, రూ. 22.5 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించి రిటైన్ చేసుకున్న కెప్టెన్ సంజూ శాంసన్, విధ్వంసకర బ్యాటర్ షిమ్రాన్ హెట్‌మెయర్‌లు తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. ఈ ఇద్దరు కలిసి సీజన్ మొత్తంలో కేవలం 641 పరుగులు మాత్రమే చేయడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంత భారీ మొత్తం వెచ్చించి వారిని అట్టిపెట్టుకోవడం సరైన నిర్ణయమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం సంజూ శాంసన్‌ను రూ. 14 కోట్లకు, షిమ్రాన్ హెట్‌మెయర్‌ను రూ. 8.5 కోట్లకు రిటైన్ చేసుకుంది. గత సీజన్లలో వీరి ప్రదర్శన, జట్టులో వారికున్న ప్రాముఖ్యత దృష్ట్యా ఈ నిర్ణయం సరైనదేనని అప్పట్లో చాలామంది భావించారు. సంజూ కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపించడంతో పాటు, కీలక సమయాల్లో బ్యాటింగ్‌లోనూ రాణించగలడని భావించారు. అలాగే, హెట్‌మెయర్ తనదైన రోజున ఎలాంటి బౌలింగ్‌నైనా చిత్తు చేయగల ఫినిషర్ అని నిరూపించుకుంటాడని భావించారు. సంజూ శాంసన్: 14 మ్యాచ్‌లలో కేవలం 402 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కెప్టెన్‌గా జట్టును సమర్థవంతంగా నడిపించడంలోనూ విఫలమయ్యాడు. అతని బ్యాటింగ్ సగటు, స్ట్రైక్ రేట్ కూడా గతంతో పోలిస్తే తగ్గాయి. ప్రతి పరుగుకు రాయల్స్ యాజమాన్యం సుమారు రూ. 3.48 లక్షలు ఖర్చు చేసినట్లయింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310